క్లుప్తంగా

పాఠశాలలో తాగునీటి సమస్య పరిష్కారం



చేతిపంపునకు బిగించిన మోటారు

గూడెంకొత్తవీధి: మండలంలోని పెదవలస పంచాయతీ బందవీధి గ్రామంలో డీపీఈపీ పాఠశాలలో చేతిపంపునకు విద్యుత్తు మోటారు అమర్చినట్టు సర్పంచ్ వంశీకృష్ణ తెలిపారు. దీంతో విద్యార్థులకు తాగునీటి సమస్య పరిష్కారమైనట్టు ఆయన వెల్లడించారు. పాఠశాలలో తాగునీటి సమస్యను తన దృష్టికి తీసుకురావడంతో తన వంతు సాయంగా పరిష్కారం చేసినట్టు ఆయన చెప్పారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో ఉమామహేశ్వరరావు

గూడెంకొత్తవీధి: వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీఓ ఉమామహేశ్వరరావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోగల ఏఎన్ఎంలు, వైద్యసిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో సోమవారం సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో వ్యాధుల గురించి క్షేత్రస్థాయిలో సిబ్బంది ఎప్పటికప్పుడు సమాచారం సేకరించి అవసరమైన వైద్యసహాయం అందించాలన్నారు. రక్షిత మంచినీటితోపాటు శానిటేషన్ సదుపాయాలను కల్పించాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం



అమ్మవారికి సారెను సమర్పిస్తున్న భక్తులు

చింతపల్లి: మండల కేంద్రంలోని ముత్యాలమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు పసుపులేటి బాలరాజు ఆధ్వర్యంలో వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి సారెను సమర్పించారు. అనంతరం భారీ అన్నసమరాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

భారీ అన్నసమారాధన



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షుడు వరహాలరాజు

జి.మాడుగుల: మత్స్యమాడుగులమ్మ జాతర మహోత్సవాలను పురస్కరించుకొని సోమవారం శ్రావణి కళామందిర ఆవరణలో జీసీసీ గ్యాస్ గొడౌన్, కాఫీ గొడౌన్ సూపరింటెండెంట్ మత్స్యరాస రామచంద్రరాజు ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షుడు మత్స్యరాస వరహాలరాజు, మాజీ ఎంపీపీలు ఎస్‌వీ.రమణ, ఎం.వెంకటగంగరాజు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మత్స్యరాస రామకృష్ణంరాజు, ప్రధాన కార్యదర్శి నారాయణరాజు, ఎంఈవో కె.నాగభూషణరావు, ఎస్‌కె రెహ్మాన్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

నేటి నుంచి ప్రత్యేక తరగతులు

అనంతగిరి: ఇంటర్‌లో ఫెయిలైన విద్యార్థులకు మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో మంగళవారం నుంచి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్టు ప్రిన్సిపాల్ సునంద తెలిపారు. విద్యార్థులకు తరగతులను హాజరయ్యేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు.
హుకుంపేట: బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కమిషన్ ఆదేశాల మేరకు ఇంటర్‌లో ఫెయిలైన విద్యార్థులకు స్థానిక ప్రభుత్వ కళాశాలలో ప్రత్యేక తరగుతులు జరుగుతున్నాయని ప్రిన్సిపాల్ కె.సింహాచలం నాయుడు తెలిపారు. ఈనెల 20వ తేదీ వరకు రోజూ ఉదయం 8.30 గంటల నుంచి ప్రత్యేక తరగతులు జరుగుతాయని, అవసరమైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అరుణ పతాకం రెపరెపలు

- ఘనంగా మేడే వేడుకలు
- వాడవాడలా సేవా కార్యక్రమాలు



అరకులోయలో పారిశుధ్య కార్మికులకు హాట్ బాక్స్‌లు,గొడుగులు అందజేస్తున్న ఏఎంసీ డైరెక్టర్ రామదాసు, వైఎస్సార్‌సీపీ నాయకులు

అరకులోయ రూరల్: జిల్లా వ్యాప్తంగా మేడే వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం, సీపీఐ, ఏఐటీయూసి, గిరిజన సంఘం, కార్మిక సంఘం, వైఎస్సార్‌సీపీ నాయకులు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కార్మిక జెండాను ఎగురవేశారు. పలువురు నాయకులు మాట్లాడుతూ స్వేదం చిందించి....సంపద సృష్టించే కార్మికులు ఐక్య పోరాటాలతోనే హక్కులు సాధ్యమవుతాయన్నారు. ఎందరో అమరుల పోరాటాల ఫలితంగా 8గంటల పనిదినాలు సాధ్యమైందన్నారు.కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. కార్మిక హక్కులు, చట్టాల పరిరక్షణ కోసం సమష్టిగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్మికులకు కనీస వేతనాలు అందించేలా చర్యలు తీసుకొవాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా కార్మికులు భారీ ర్యాలీలు నిర్వహించారు. అరకులోయలో జరిగిన కార్యక్రమంలో కిరసాని శ్యాం సుందరం సేవ ట్రస్టు వ్యవస్థాపకుడు ఏఎంసీ డైరెక్టర్, వైఎస్సార్‌సీపీ నాయకుడు కిసాని రామదాసు ఆధ్వర్యంలో వివిధ రంగాల కార్మికులు, పంచాయతీ పారిశుధ్య కార్మికులకు హాట్ బాక్స్‌లు, గొడుగులు ఉచితంగా పంపిణీ చేశారు. నాయకులు రఘునాథ్, సురేందర్‌రెడ్డి, సుమిత, అర్జున్, వెంకట్, బుద్ధు తదితరులు పాల్గొన్నారు.
అనంతగిరి: మండల కేంద్రంలోని సీఐటీయూ ఆధ్వర్యంలో, కాశీపట్నంలోని జీసీసీ గొడౌన్ వద్ద హమాలీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో టోకూరు సర్పంచ్ మోస్య తదితరులు పాల్గొన్నారు.
డుంబ్రిగుడ: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.బి. పోతురాజు, నాయకులు సూర్యనారాయణ, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.
హుకుంపేట: మండల కేంద్రంలో జరిగిన వేడుకలో సీఐటీయూ నాయకుడు సిద్దేశ్, వైఎస్ ఎంపీపీ కొండలరావు, నాయకులు హైమావతి, ప్రమీల, సూరిబాబు, నానిబాబు తదితరులు పాల్గొన్నారు.
ముంచంగిపుట్టు: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో సీటూ నాయకుడు శంకరరావు, శ్రీను, నారాయణ, కొండయ్య, గణేశ్వరరావు, యూటీఎఫ్ నేత ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.
జి.మాడుగుల: మండల కేంద్రంలో జరిగిన వేడుకలో ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.మన్మథరావు, గిరిజన కార్పొరేషన్ కలాసీల సంక్షేమ సంఘం నాయకుడు పండుబాబు, సీటూ నాయకులు వెంకటేశ్వరరావు, బలరాం, నీలకంఠం, రాజు, సత్తిబాబు, శ్రీనిబాబు తదితరులు పాల్గొన్నారు.
చింతపల్లిరూరల్: మండలంలోని వంగసార కాఫీ కార్మికుల నివాస గృహాల వద్ద జరిగిన మేడే వేడుకల్లో సీఐటీయు జిల్లా అధ్యక్షుడు బోనంగి చిన్నయ్య పడాల్, కాఫీ కార్మిక సంఘం నేతలు కనకవల్లి, సరస్వతి, జయప్రియ తదితరులు పాల్గొన్నారు.
కొయ్యూరు: మండలంలో జరిగిన వేడుకల్లో అంగన్‌వాడీ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ముత్యాలమ్మ, అచ్చియ్యమ్మ, నాయకులు మల్లేశ్వరరావు, జయలక్ష్మి, బుజ్జిబాబు, చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.
రంపచోడవరం: మండల కేంద్రంలో జరిగిన వేడుకలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకుడు లచ్చిరెడ్డి, డివిజన్ కార్యదర్శి శ్రీను, సీటూ నేతలు వెంకట్, వాణిశ్రీ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.
చింతూరు: మండలంలోని జరిగిన వేడుకలో నాయకులు కృష్ణయ్య, లక్ష్మణ్, సురేష్, శ్రీనివాసరావు, ఎస్‌కె రంజాన్, రామయ్య, కృష్ణహరి, రామారావు, ఏసు తదితరులు పాల్గొన్నారు.
కూనవరం: మండలంలోని జరిగిన కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పెంటయ్య, నాగేశ్వరరావు, నాగరాజు, శ్రీనివాసరావు, ఉపేంద్ర, వెంకటనారాయణ, నాగేశ్వరరావు, రాంబాబు, కుమారి, లలిత, వెంకన్నబాబు తదితరులు పాల్గొన్నారు.
రాజవొమ్మంగి: మండల కేంద్రంలో జరిగిన వేడుకలో నాయకులు రామరాజు, శ్రీను, వీరబాబు, అచ్చారావు, వెంకటలక్ష్మి, రాంబాబు, నాగు, ప్రసాద్, రమణి, కుమారి తదతరులు పాల్గొన్నారు.
ఎటపాక: మండలంలోని గన్నవరం, కృష్ణవరం,లక్ష్మీపురం,తోటపల్లి, కన్నాయిగూడెం,నందిగామ,గౌరిదేవిపేట గుండాల తదితర పంచాయతీల్లో జరిగిన వేడుకలో నాయకులు స్వర్ణ, మాధవరావు, రాము, అర్జున్, అజయ్,రాజు, కల్పన తదితరులున్నారు.
వై.రామవరం: మండల పరిధిలో జరిగిన కార్యక్రమంలో నాయకులు శాంతిరాజు, అంగన్‌వాడీ, ఆశ వర్కర్ల నేతలు రామలక్ష్మి, బేబీరాణి, అమ్మాని, బుల్లెమ్మ తదితరులు పాల్గొన్నారు.
వీఆర్ పురం: మండలంలోని రామవరం ,కుందులూరు, ములకనపల్లి, చినమట్టపల్లి, పెదమట్టపల్లి, రేఖపల్లి, శ్రీరామగిరి తదితర పంచాయతీల్లో జరిగిన వేడుకల్లో నాయకులు సత్యనారాయణ, చినబాబు, ఎంపీపీ కారం లక్ష్మీ, సంతోష్, సత్తిబాబు, శ్రీనివాస్ లక్ష్మణరావు, నాగేశ్వరరావు, ప్రకాశరావు, చంద్రరావు, రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.
అడ్డతీగల: మండల కేంద్రంలో జరిగిన వేడుకలో నేతలు సురేష్‌బాబు, నిర్మల, శామ్యూల్, ఆదినారాయణ, పెద్దకాపు, అబ్బులు తదితరులు పాల్గొన్నారు.



ముంచంగిపుట్టులో నినాదాలు చేస్తున్న కార్మిక సంఘం నేతలు



జి.మాడుగులలో ర్యాలీ నిర్వహిస్తున్న జీసీసీ హమాలీలు, కార్మికులు



రంపచోడవరంలో పతాకావిష్కరణలో పాల్గొన్న నాయకులు



చింతూరులో కార్మిక జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు



కూనవరంలో జెండా ఆవిష్కరిస్తున్న వైస్ ఎంపీపీ పెంటయ్య తదితరులు



రాజవొమ్మంగిలో మేడే ఉత్సవాల్లో పాల్గొన్న కార్మిక సంఘాల ప్రతినిధులు

క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతులు



విజేతలకు షీల్డ్, నగదు బహుమతులు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

డుంబ్రిగుడ: మండలంలోని సొవ్వ పంచాయతీ రోరంజిగుడ గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు అశోక్‌కుమార్, నరసింగరావు ఆర్థిక సాయంతో క్రికెట్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో విన్నర్, రన్నర్‌ప్ టీమ్‌లతో పాటు బెస్ట్ బ్యాట్స్‌మెన్, బెస్ట్ బౌలర్, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ బహుమతులను సోమవారం అందజేశారు. మొదటి బహుమతిగా రూ.12వేలు, షీల్డ్, రెండో బహుమతి రూ.8వేలు, షీల్డ్‌ను నేతలు అశోక్‌కుమార్, నరసింగరావు అందజేశారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఏటా పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. నాయకులు అప్పారావు, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

శివారు గ్రామాల్లోనూ రహదారులు



రోడ్డు పనులను ప్రారంభిస్తున్న వైస్ ఎంపీపీ రామన్న, సర్పంచ్ రమేష్

అరకులోయ రూరల్: మండలంలోని మారుమూల బస్కి పంచాయతీ బైలుగుడలో రూ.4.50లక్షలతో నిర్మించనున్న రోడ్డు పనులను వైస్ ఎంపీపీ కిల్లో రామన్న, సర్పంచ్ పాడి రమేష్ సోమవారం ప్రారంభించారు. వారు మాట్లాడుతూ శివారు గ్రామాల్లోనూ రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేస్తోందన్నారు. ఏజెన్సీ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. ఎట్టకేలకు గ్రామానికి రహదారి నిర్మాణం కానుండడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే చెట్టి పాల్గుణకు కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు రాంబాబు, సింహాచలం, జగన్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు, కల్వర్టు పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్ రాంబాబు

జి.మాడుగుల: మండలంలో బొంజంగి గ్రామంలో ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో చేపట్టనున్న గ్రావెల్ ,కల్వర్టు నిర్మాణ పనులకు సోమవారం సర్పంచ్ కిముడు రాంబాబు, ఉవ్వాసింగి ఎంపీటీసీ గబ్బాడి సన్యాసిదొర ప్రారంభించారు. వారు మాట్లాడుతూ పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి ఈప్రాంతంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ నిధులు రూ.60లక్షలు మంజూరు చేయించి హామీ నిలబెట్టుకున్నారన్నారు. ఆయా నిధులతో పనులు చేపడుతున్నట్టు వారు చెప్పారు. దీంతో స్థానికుల సమస్యల తీరినట్టేనని చెప్పారు.వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు సుర్మని మత్స్యకొండంనాయుడు, నాయకులు బాబూరావు, ప్రకాష్, లక్ష్మణ్ బాలయ్యదొర, చంటిబాబు, రాంబాబు, నాగం నాయుడు, కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గంగాలమ్మ పండగ



డప్పు వాయిద్యాల నడుమ ఊరేగింపు

రాజవొమ్మంగి: మండలంలోని ఒకుర్తి గ్రామంలో సోమవారం గంగాలమ్మ పండగను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు.
వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని వేడుకున్నారు. రోజంతా ఉపవాసం ఉన్న చిన్నారులు, శుచి శుభ్రతతో గంగాలమ్మ ఘటాన్ని (గరగను) తలపై పెట్టుకుని డప్పువాయిద్యాల నడుమ ఊరేగడం ఈ పండుగలో ప్రధాన అంశం. అప్పటికే సిద్ధం చేసిన గంగాలమ్మ గుడిలో గరగను ఉంచి ధూపదీపాలతో పూజలు చేశారు. అమ్మవారికి పసుపుకుంకుమ, నూతన వస్త్రాలు, రకరకాల పిండి వంటలు నివేదించారు. అనంతరం విల్లంబులు చేత పట్టి వేటకు వెళ్లడం ఈ పండగలో ఆఖరి ఘట్టం.

కనులపండువగా సత్యనారాయణ స్వామి కల్యాణం



సత్యనారాయణ స్వామి వారి కల్యాణాన్ని నిర్వహిస్తున్న అర్చకులు

ఎటపాక: తోటపల్లిలో రమాసహిత సత్యనారాయణ స్వామివారి కల్యాణం సోమవారం కన్నుల పండువగా జరిగింది. ఉదయం నుంచి ప్రత్యేక హోమాలు, పూజలు ఆలయ అర్చకులు కృష్ణమాచార్యులు నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన మండపంలో స్వామివారిని కొలువుదీర్చి ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కల్యాణ తంతును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వందలాది మంది భక్తులు తరలివచ్చి స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

కొండబాబుకు నివాళి

కొయ్యూరు: సీపీఐ నాయకుడు, రావణాపల్లి మాజీ ఎంపీటీసీ సభ్యుడు సుర్ల కొండబాబు వర్ధంతిని సోమవారం నిర్వహించారు. వై.ఎస్.పాకల గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీకి చేసిన సేవలను గుర్తు చేశారు.మండల సీపీఐ కార్యదర్శి దేముడు, మండల వ్యవసాయ సంఘం అధ్యక్షుడు ఓలయ్య, నానాజీ, రాంబాబు, రాజు, లోవరాజు పాల్గొన్నారు.

గుండెపోటుతో వీఆర్‌వో మృతి



విష్ణుమూర్తి మృతదేహం

వై.రామవరం: మండలంలోని కోట సచివాలయ వీఆర్‌వో గుత్తుల విష్ణుమూర్తి (58) సోమవారం ఉదయం గుండెపోటుతో మృతిచెందారు. ఆయన కుటుంబీకులతో చవిటిదిబ్బలు గ్రామంలో నివాసముంటున్నారు. ఆయనకు ఉదయం హఠాత్తుగా గుండెనొప్పి రావడంతో పీహెచ్‌సీకు తరలించామని, అప్పటికే ఆరోగ్య పరిస్థితి విషమించడంతో స్థానిక వైద్యాధికారులు వై.రామవరం సీహెచ్‌సీకు అంబులెన్స్‌లో తరలించినట్టు కుటుంబసభ్యులు తెలిపారు. ఆసుపత్రికి వచ్చేసరికే మృతి చెందారని వైద్యాధికారులు ధ్రువీకరించినట్టు చెప్పారు. మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు. స్థానిక ఆస్పత్రిని తహసీల్దార్ సీహెచ్.శ్రీనివాసరావు, డీటీ కె.సుధాకర్, సిబ్బంది సందర్శించి, మృతి చెందిన వీఆర్‌వో విష్ణుమూర్తి మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడి కుటుంబసభ్యులను ఓదార్చారు.

గిరిజనుల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం



గాదెలబురుగులో ఇంటికి స్టిక్కర్ అతికిస్తున్న మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్, నేతలు

ముంచంగిపుట్టు: మండలంలోని ఏనుగురాయి పంచాయతీ గాదెలబురుగు, నడుమూరు, గిద్దులపుట్టు గ్రామాల్లో సోమవారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పాంగి మల్లికార్జున్, స్థానిక నాయకులు ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలపై వివరించి, జగనన్న స్టిక్కర్లు అతికించారు. గిరిజనుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలుచేస్తోందన్నారు. సర్పంచ్ నరసింగరావు, నేతలు తిరుపతిరావు, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బీమాతో కుటుంబానికి భరోసా



మాట్లాడుతున్న చింతపల్లి యూనియన్ బ్యాంక్ మేనేజర్ నారాయణరావు

చింతపల్లిరూరల్: బీమా ఉంటే ధీమాగా ఉండవచ్చని మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ మేనేజర్ పి.నారాయణరావు అన్నారు. తాజంగి గ్రామస్తులతో ఆయన సోమవారం మాట్లాడారు. ప్రతి ఒక్కరు బ్యాంక్ సేవలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పది సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరూ వ్యక్తిగత ఖాతా కలిగి ఉండాలని, బీమా పథకాల్లో చేరి వారి కుటుంబానికి భరోసా ఇవ్వాలన్నారు. కేంద్ర పథకాల్లో చేరాలన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపిక చేసిన గ్రామాల్లో ఈ అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నమన్నారు.డిప్యూటీ మేనేజర్ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం



క్రీడాకారులతో మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యుడు మత్స్యలింగం

పెదబయలు: క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని హుకుంపేట జెడ్పీటీసీ సభ్యుడు రేగం మత్స్యలింగం అన్నారు. పెదబయలు మండలం పెదకోడాపల్లి పంచాయతీ చెక్కరాయి గ్రామంలో జరుగుతున్న పోతురాజు స్వామి ఉత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న వాలీబాల్ పోటీలను ఆయన సోమవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గిరిజనుల సంప్రదాయం, ఆచారాల ప్రకారం గ్రామ దేవతలకు ఉత్సవాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలన్నారు. యువత చదువు, క్రీడలపట్ల మక్కువ పెంచుకోవాలని, వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. ఉన్నత విద్యపై దృష్టి సారించాలన్నారు. పోటీలో విజేతలకు బహుమతులు అందజేశారు. గ్రామస్తులు జెడ్పీటీసీను సన్మానించారు. బీజేపీ నాయకులు రాజారావు, బాబు, సూర్యం, గ్రామ పెద్దలు నాగరాజు,సన్నిబాబు, రమణ, కాంతారావు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

యోగా తరగతులు ప్రారంభం



విద్యార్థులకు యోగా నేర్పిస్తున్న శిక్షకుడు లోవరాజు

రాజవొమ్మంగి: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు యోగా తరగతులు ప్రారంభమయ్యాయి. పిల్లలు, పెద్దలు కూడా హాజరై ఉచితంగా యోగా నేర్చుకోవచ్చని యోగా ఫౌండేషన్ శిక్షకుడు లోవరాజు చెప్పారు. విద్యార్థులు ఈ శిక్షణలో పాల్గొని సంపూర్ణ యోగాలో మెలకువలను నేర్చుకోవాలని కోరారు. రోజు ఉదయం 6 నుంచి 7 గంటల వరకు, సాయంకాలం 5 నుంచి 6 గంటల వరకు ఈ శిక్షణ తరగతులను నెలరోజుల పాటు నిర్వహిస్తామన్నారు.

గ్రామ సమస్యలపై కలెక్టర్‌కు వినతి



కలెక్టర్ సుమిత్‌కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

పెదబయలు: మండలంలోని మారుమూల గిన్నెలకోట పంచాయతీలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కలెక్టర్ సుమిత్‌కుమార్‌కు స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు సోమవారం వినతిపత్రం అందజేశారు. పంచాయతీలో 18 గ్రామాల్లో నెలకొన్న 14 అంశాలు తారురోడ్డు, గిన్నెలకోట వంతెన పనులు వేగవంతం చేయాలని, అంగన్‌వాడీ కేంద్రాలకు భవనాలు మంజూరు చేయాలని, గ్రామ సచివాలయం భవనం పనులు వేగవంతం చేయాలని, పాఠశాలకు సదుపాయాలు కల్పించాలని, కొరవంగి-గిన్నెలకోట , భూషిపుట్టు- గిన్నెలకోట తారురోడ్డు మంజూరు చేయాలని వినతిలో పేర్కొన్నారు. దీనిపై పనులు వేగవంతమయ్యేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ చెప్పారు. కలెక్టర్ సుమిత్‌కుమార్‌ను కలిసిన వారిలో శ్రీను, చిట్టిబాబు, బొంజుబాబు తదితరులున్నారు.

మెరుగైన నైపుణ్యం అవసరం

వీఆర్ పురం: ఎంచుకున్న రంగంలో నైపుణ్యాన్ని ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకుంటేనే ఈ పోటీ ప్రపంచంలో అనుకున్నది సాధించగలుగుతారని ఏఎస్‌డీఎస్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ ఉండవల్లి గాంధీబాబు అన్నారు. రేఖపల్లిలోని సంస్థ కార్యాలయంలో ఏఎస్‌డీఎస్, సేవాపథం లు సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం పదో తరగతి, ఇంటర్,డిగ్రీ విద్యార్థులకు కేరీర్ గైడెన్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జ్ఞాపిక, శివ ,పెంటయ్య, నరేష్, వలంటీర్లు, వివిధ కాలేజీల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.